## విధి నిర్వహణలో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి

**-అధికారులు సీఐ చరమందరాజు, డీసీపీ శ్రీనివాస్ సూచన**



ఉద్యోగాలు సాధించిన పోలీస్ అధికారులను సన్మానిస్తున్న స్నేహహస్తం ఫౌండేషన్

**ఆమనగల్లు, ఆగస్టు11, ప్రభాతవార్త:**
కన్న కలలను సాకారం చేసుకోవడం ఎంతో గర్వకారణమని, సాధించిన ఆశయాలతో ప్రజలకు మెరుగైన సేవలందించి వారి మనస్సులను చూరగొనాలని నల్లగొండ జిల్లా విజిలెన్సు సీఐ, స్నేహహస్తం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు గజ్జె చరమందరాజు గౌడ్, ట్రాఫీక్ డీసీపీ వి. శ్రీనివాసులు అన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో మెలుగుతూ మెరుగైన సమాజ స్థాపనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. పోలీస్‌శాఖలో ఉద్యోగాలు సాధించిన పలువురులకు స్నేహహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మాస్టర్స్ ఢిగ్రీ కళాశాల ఆవరణలో స్నేహ హస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు తల్లోజు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి పోలీస్ అధికారులు గజ్జె చరమందరాజు, వి. శ్రీనివాసులలతోపాటు హాజరైనారు. ఎస్సై ఉద్యోగాలు సాధించిన కడ్తాల మండలం కె. మధు, యు. రాకేశ్, ఎన్. దేవేందర్, యు. సునీత, జి. లింగంగౌడ్, శ్రీకాంత్, సిహెచ్ శ్రీనులకు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించనిది ఏమీ లేదని, అందుకు అంకితభావం, క్రమశిక్షణ తోడైతే సలువుగా విజయం సాధించవచ్చన్నారు. ఉద్యోగార్థులకు స్నేహ హస్తం ఫౌండేషన్ అందించిన సహకారం ఎనలేనిదని, సమాజ శ్రేయస్సు కోసం వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పెరికేటి యాదయ్య, కోశాధికారి లింగంపల్లి ఆనంద్, సభ్యులు పున్న వెంకటేష్, విడియాల ఆనంద్, సిరందాసు జగదీశ్వర్, ధనరాజ్ కళాశాల సిబ్బంది చందు, అవ్వారి శివలింగం తదితరులు ఉన్నారు.

## కార్యకర్తకు వైద్యం అందించిన ఎమ్మెల్సీ



విజయ్‌రాథోడ్‌ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఆగస్టు11, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయ్ రాథోడ్‌కు అత్యవసర వైద్య సేవలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహాయం అందించారు. విజయ్‌రాథోడ్ కిడ్నీలో రాళ్ళ సమస్యతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న కసిరెడ్డి వెంటనే హైదరాబాద్‌లోని హయత్‌నగర్ మ్యాక్సీక్యూర్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. శుక్రవారం ఎమ్మెల్సీ ఆసుపత్రికి వెళ్ళి రాథోడ్ వద్దకు వెళ్ళి వైద్య సేవలు, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గోలి సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, భాస్కర్, సందీప్ తదితరులు ఉన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు

**షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు పామెన భీంభరత్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని మన్మర్రి గ్రామంలో చిల్కూర్ బాలాజీ కాలేజీ ఆఫ్ పార్మసీ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 300మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పామెన భీంభరత్ మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలన్నారు. దాతలు ముందుకు వచ్చి వైద్య సేవలు చేయాలన్నారు. టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార క్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భర్గవరాం, చేవెళ్ల డివిజన్ యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు యాదయ్య, మల్లి మహేష్, వెంకట్‌రెడ్డి, నర్సింలు, చెన్నయ్య, రంగయ్య, వెంకటయ్య, వైద్యులు డాక్టర్ సాయిపవన్, మహేశ్వరీ, రజితశ్రీ తదితరులు ఉన్నారు.

### ఎస్ఐగా తొలి ప్రయత్నంలోనే ఎంపికైన రైతు బిడ్డ

**శంకర్‌పల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
శంకర్‌పల్లి మండలం ప్రొద్దుటూర్ గ్రామానికి చెందిన కావేలి సూర్యనారాయణ రెడ్డి తన తొలి ప్రయత్నంలోనే తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో సివిల్ విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా ఎంపిక య్యారు. గ్రామానికి చెందిన రైతు కావేలి గోపాల్‌రెడ్డి, మాధవి దంపతుల కుమారుడు సూర్యనారాయణరెడ్డి ఎస్ఐగా ఉద్యోగం సంపాదించడంతో ఆ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఆ కుటుంబాన్ని అభినందిస్తున్నారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించినా చిన్నప్పటి నుంచి చదువుపై ఉన్న శ్రద్ధతో ఇంజినీరింగ్ పూర్తి చేసి ఎస్ఐ ఉద్యోగాన్ని సొంతం చేసుకున్నాడంటే సూర్యనారాయణ తెలివి తేటలను ప్రతి ఒక్కరు ప్రశంసిస్తున్నారు. రేవతి స్కూల్లో పదవ తరగతి వరకు చదివి, ఆ తర్వాత హైదరాబాద్ జెఎన్‌టియులో బిటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు, ఇంజినీరింగ్ వరకు చదివినా తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో తోడుగా నిలుస్తూనే తన చదువు, ఉద్యోగం కోసం ప్రయత్నం చేశాడు. అలా ఎస్ఐ నియామకాలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమై తొలి ప్రయత్నంలో తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. దీంతో రైతు బిడ్డ పోలీస్ అధికారి అయ్యాడని అభినందనలతో ముంచెత్తుతున్నారు.

### ప్రొఫెసర్ డాక్టర్ ఖాసింకు సన్మానం

**తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాసీంను పలువురు యువకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంద మల్లేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జీ వడ్డె స్వర్గస్ రాజు, ఎమార్పిఎస్ గ్రామ అధ్యక్షుడు కావలి సురేష్, అధికార ప్రతినిధి బొల్లి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఏదుల అనిల్, దుబ్బ యాదయ్య, అవురుచింతల అనిల్, పోలే శశిపాల్, దుబ్బ ఆంజనేయులు, దుబ్బ శివ, బొర్రనవీన్, ఏదుల మచ్చేందర్, బొర్ర రాజు, పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

**-మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతి**



**తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలోని 256 సర్వేనెంబర్‌లో గల భూమిని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని ముస్లిం స్మశాన వాటిక కోసం ఇచ్చుటకు జీవోను ఉపసంహరించుకోవాలని గ్రామ సర్పంచ్ వెంకటారామిరెడ్డి, నేతృత్వంలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ప్రాంతంలో విద్యాలయాలు లేవని ఈ భూమి బిసి గురుకుల పాఠశాల ,మోడల్ హై స్కూల్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మంజూరైన గురుకుల పాఠశాల మహేశ్వరంలో నడుపుతున్నారని ఆ పాఠశాలను తలకొండపల్లిలో ఏర్పాటు చేయాలని వారు కోరినట్లు తెలిపారు. ఇదే భూమిలో గతంలో ఓ ఫార్మా కంపెనీకి, డంపింగ్ యార్డుకు కేటాయించారు. అప్పుడు ఖానాపూర్ ప్రజాప్రతినిధులు ప్రజలతో పాటు మండల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. మళ్లీ ఇప్పుడు ఖాళీగా ఉందని స్మశాన వాటిక కేటాయించారు. మా మండలం మా గ్రామాలు అభివృద్ధి కావాలంటే విద్యాలయాలు కేటాయించాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సరిత గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య. మాజీ సర్పంచ్‌లు నరసింహ గౌడ్, శంకర్ నాయక్, అయోధ్య రాములు, శ్రీనివాస్ గౌడ్, శివాజీ, బాల్కోటి రాజేంద్ర నాయక్, కృష్ణ నాయక్, నరియా నాయక్, సుధాకర్ రెడ్డి, బాల్‌రాజ్, శేఖర్ రామన్ గౌడ్, శ్రీనివాస్, వెంకటయ్య, రాజేందర్, భిక్షమయ్య గౌడ్, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నా మట్టి... నా దేశం కార్యక్రమం

**- హాజరైన బిజెపి నాయకులు**



అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థినిలు

**షాద్‌నగర్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**
ఈనెల 15న నిర్వహించే స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అమర జవానులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను స్మరించుకోని వారిని గౌరవించేవిధంగా మేరీ మాటీ మేరా దేశ్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో సహితం బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో నా మట్టి... నాదేశం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఏపీ మిథున్‌రెడ్డి తదితర నాయకులు విద్యార్థులతో కలిసి అమర వీరులను స్మరించుకుంటూ దీపాలు వెల్గించి సంఘీభావం తెలిపారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్రమోడీ నిరంతరం ప్రజల్లో, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తున్నారని ఆయన కొనియాడారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులను స్మరించుకోవడంతో విద్యార్థుల్లో దేశభక్తి పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వార ప్రజల్లో, విద్యార్థుల్లో ఐక్యమత్యం, అన్యూన్యత పెరుగుతుందని అన్నారు. రాబోయే 25 సంవత్సరాలు భారతదేశానికి అమృత కాలమని గతేడాది స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పడాన్ని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. దేశం కోసం పనిచేయడానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా సంకల్పాలను నెరవేర్చడానికి ప్రతి విద్యార్థి ప్రమాణం చేయాలని, మేరీ మాటీ మేరా దేశ్ కార్యక్రమంలో పాల్గొని చేతితో కలశాలు మట్టిని పట్టుకున్న ఫోటో సెల్ఫీలను యువ.ఇన్‌లో అప్‌లోడ్ చేయాలని శ్రీవర్ధన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. అనంతరం రిటైర్డ్ ఆర్మీ జవాన్ భూషణ్, తదితరులను బీజేపీ నాయకులు విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆశోక్‌గౌడ్, చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, చెట్ల వెంకటేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# యూఎస్‌పీఎస్ ధర్నాను విజయవంతం చేయాండి : టీఎస్‌యూటీఎఫ్

**షాద్‌నగర్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కలెక్టరేట్ వద్ద నిర్వహించే ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని స్థానిక మండల రిసోర్స్ సెంటర్ వద్ద టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటప్ప ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో కాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు లేవని, 5 సంవత్సరాల నఉంచి బదిలీలు, ఆరోగ్యకార్డులు లేకపోవడం చాలా బాధకరమైన విషయమని అన్నారు. ప్రైవేటు విద్యారంగంపై నియంత్రణ లేక ప్రజలు తమ పిల్లలకు ఫీజులు కట్టలేక, ప్రభుత్వ పాఠశాలలకు పంపిద్దామంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకాలులేక మౌళిక సదుపాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకాలుచేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సి న అవసరం ఉందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా కేజీబీవీ, గురుకుల, జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికై నేడు ఈధర్నాను నిర్వహిస్తున్నామని ఆయన వివరంచారు. కలెక్టర్ కార్యాయలం వద్ద జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు నర్సింలుగౌడ్, శ్యామలాదేవి, కృష్ణయ్య, శేఖర్‌గౌడ్, కృష్ణ, హన్మంత్, బాలయ్య, సమత, కళ్యాణ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు.

## గ్రామపంచాయతీలకు పూర్వవైభవం

**-ఎమ్మెల్యే చొరవతో మారనున్న నందిగామ రూపురేఖలు**
**-యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంబాల స్థల మార్పిడి**



నందిగామ విద్యుత్ స్తంబాల స్థల మార్పిడి కోసం గోతులు త్రవిస్తున్న సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

**నందిగామ ఆగస్టు11,ప్రభాతవార్త :**
తెలంగాణ వచ్చాక ,గత తొమ్మిది ఎళ్లలో పల్లెలు, పట్టణాలతో మౌలిక వసతులు పెరిగాయని ప్రజల జీవన ఆర్థిక స్థితిగతులు మెరుగు పడ్డాయని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ 44వ జాతీయ రహదారి వరకు ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సహకారాంతో అత్యాధునిక సౌకర్యాలతో ,హైటెక్ హంగులతో నిర్మిస్తున్న బీటి, సిసి రోడ్ల పనులు సర్పంచ్ వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో రహదారి విస్తరణ పనులు, రహదారికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్తంభాలను స్థల మార్పిడి వంటివి యుద్ధ ప్రాదిపదికన చేపట్టారు. గత ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను పట్టించుకోలేదని, చెత్తా చెదారం పెరుకుపోయి రోగాల భారిన పడేవారని, అంటువ్యాధులు ప్రభలేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక ఆ పరిస్థితి లేదన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో పల్లె పకృతి వనాలు, హరితహారం, పల్లెలకు సిఎం కెసిఆర్ జీవం పోశారని కితాబిచ్చారు. రహదారికి మధ్య బటర్‌ఫ్లై లైట్ల వెలుగులతో జిగేల్ మనేలా తీర్చిదిద్దుతున్నానున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ సత్తయ్య, సయ్యద్ ఖాలెద్, బీఆర్ఎస్ నాయకులు తుప్పుడు కిష్టయ్య, చింపోటి కృష్ణ, ఉమ్మెంతాల స్వామి, ఎర్రగారి రమేష్, శివ్వగల్ల రమేష్, కోర్న గోపాల్, చందర్, ఎండి సలాం, షంషొద్దీన్, శ్రీనివాస్, సప్పిడి లక్ష్మయ్య, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్, మత్తుపదార్థాలతో విద్యార్థుల భవిష్యత్‌కు చేటు : సీపీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకోవడం ద్వారా ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని రాచకొండ పోలీస్ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాలకు మొదటిసారిగా విచ్చేసిన సీపీ చౌహాన్‌కు ఏయూ సీఈఓ నీలిమ పూలమొక్క అందజేసి సా ్వగతం పలికారు. సీపీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, మత్తుపదార్థాల వాడకం, ఈవ్‌టీజింగ్, మద్య, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని సీపీ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థుల మధ్య సహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. రాచకొండ పోలీసులు అన్ని విద్యాసంస్థలలో చేపడుతున్న ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడటం విద్యార్థుల భవిష్యత్తును పాడుచేస్తుందని ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం చేస్తే శిక్షలు పడుతాయని, ఉద్యోగాలు లభించవని స్పష్టం చేశారు. ఈవ్‌టీచింగ్, ర్యాగింగ్ ద్వారా ఇతర విద్యార్థులను వేదించే మందు తమను ఎవరైనా వేదిస్తే ఎలా ఉంటుందో విద్యార్థులు ఊహించాలని గుర్తు చేశారు. తోటి విద్యార్థులు జూనియర్‌లతో స్నేహితులుగా భావించి అండగా ఉండి సహకరించాలన్నారు. ఇంటర్నెట్, సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, అనవసర స్నేహాల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిషేధిత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని, డ్రగ్ ్స వాడకంతో శారీరక, మానసిక ఆరోగ్యానికి నష్టం కల్గు తుందని, మత్తు పదార్థాల రవాణాపై దాడులు చేస్తున్నామని ఎంతోమందిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకుంటునా ్నమని సీపీ డిఎస్. చౌహాన్ పేర్కొన్నారు. ఏయూ-ఆర్‌బిఎస్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి హేయమైన చర్యలకు దూరంగా ఉండి భవిష్యత్ నిర్మాణం కోసం కళాశాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మత్తు పదార్థాలను నివారించి తమ చదువు, కెరీర్ మీద ధృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించుకొని జీవితంలో స్థిర పడాలని సూచించారు. ర్యాగింగ్, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేశామని ఏయూలో ఏలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తావులేకుండా విద్యాభోధన సాగుతుందన్నారు. ఈసందర్భంగా యాంటీ ర్యాగింగ్ కమిటీ, యాంటీ డ్రగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. ఏయూలో హజరైన రెండు వేల విద్యార్థులతో ర్యాగింగ్ రహిత క్యాంపస్ చేస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం సీపీ చౌహాన్‌ను సీఈఓ నీలిమ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో మల్కాజ్‌గిరి డీసీపీ డి. జానకీ, ఏసీపీ పి. నరేశ్‌రెడ్డి, పోచారం ఐటీ కారిడాన్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి, ఏయూ డీన్లు, విభాగాధిపతులు జి. విష్ణుమూర్తి, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌చలపతి, అడ్డిషన్ల విభాగాధిపతి మహిపతి శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ఏయూలో ర్యాగింగ్ నివారణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ డిఎస్. చౌహాన్

# గృహలక్ష్మీ లబ్ధిదారుల పరిశీలన

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 11,(ప్రభాతవార్త):**
తెలంగాణ ప్రభుత్వం నూతనం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మీ పథకంలో ధరకాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఎంపిఓ మహేష్‌బాబు శుక్రవారం పరిశీలించారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చౌదరిగూడ గ్రామంలోని లబ్ధిరాల వివరాలు సేకరించారు. ధరకాస్తు చేసుకున్న వారి వివరాలు, స్థితిగతులతో కూడిన నివేదికలను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పాండురంగాగౌడ్, తదితరులు ఉన్నారు.



చౌదరిగూడలో గృహలక్ష్మీ లబ్ధిదారుల వివరాలు తెలుసుకుంటున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

## అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలి

**-సర్వేల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక**
**-ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ అలీఖాన్**



మాట్లాడుతున్న ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ అలీఖాన్....

**కొత్తూర్, ఆగస్టు 11. ప్రభాతవార్త :**
ఎన్నికల్లో నిలబడాలని, గెలవాలని, ప్రజాసేవ చేసుకోవాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది ఇందులో ఎవరిని తప్పుబట్టలేము. ఎవరైనా కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించవచ్చు.... కానీ దానికి కొన్ని నియమాలు ఉన్నాయన్నారు. సర్వేల ఆధారంగా అభ్యర్థిని అధిష్టానం ఎంపిక చేస్తుందన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థిని గెలిపించుకునేందుకు వర్గాలను పక్కనపెట్టి కలిసి పని చేయాలని సూచించారు. కొత్తూర్ పురపాలక కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో టీపీసీసీ సభ్యుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆయన హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహగౌడ్, అనితశ్రీనివాస్‌గౌడ్, సోమ్లానాయక్, మాధవగోపాల్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏఐసీసీ సెక్రటరీ మన్సూర్ అలీఖాన్ మాట్లాడుతూ.... ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఇంటికి పంపే విధంగా కసితో పనిచేయాలన్నారు. స్థానిక నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణగౌడ్, మధు, వీరమోని శ్రీనివాస్, సురేందర్, సత్యం, యాసిన్, షాద్‌నగర్‌కు సంబంధించిన పలువురు నేతలు హాజరయ్యారు.

### పోలిటేడ్ వాటర్ నుండి మా గ్రామాన్ని కాపాడండి



పులిటేడ్ వాటర్‌గా మారిన చెరువును చూపిస్తున్న గ్రామస్థులు

**కొత్తూర్, ఆగస్టు 11. ప్రభాతవార్త :**
తెలంగాణ ఉద్యమంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథకంలో పరిగెడుతున్న మా గ్రామం తీగాపూర్ మాత్రం పోలెటెడ్ వాటర్ వల్ల గ్రామస్థులందరూ రోగాల బారినపడి మంచాలకే పరిమితమవుతున్నారని బీఆర్ఎస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షులు బాలయ్య యాదవ్ ఆవేధన వ్యక్తం చేశారు. కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో చమన్‌లాల్ పేపర్ మిల్ ద్వారా వచ్చే పోలిటేడ్ వాటర్ చెరువులోకి వదులుతున్నారు. దీంతో వాటర్ బోర్లలో చేరి నీరు మొత్తం పోలిటేడ్‌గా మారిపోతున్నాయి. ప్రజలు బోరు నీరు తాగడంతో ఒళ్లనొప్పులతో రోగాల బారినపడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకుని చమన్‌లాల్ పేపర్ మిల్ కంపెనీపై తగిన చర్యలు తీసుకుని మా గ్రామానికి కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో జె.సాయిలుయాదవ్, సిహెచ్.సత్యం, జల్లు కృష్ణయ్యయాదవ్, గ్రామస్థులు ఉన్నారు.

### లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న మర్రి నిరంజన్‌రెడ్డి

**యాచారం, ఆగస్టు 11 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలో జడ్పీటీసి చినో ్నళ్ల జంగమ్మ మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందడంతో టిపిసిసి నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాచరేలే యాదయ్య, లింగారెడ్డి, శేఖర్, కొండల్, సాయిబాబా, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పోరాటంలో వెనక్కి తగ్గేది లేదు: సోమ శేఖర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**యాచారం, ఆగస్టు 11 ప్రభాతవార్త**
పోరాటంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని, కంకర మిషన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఏడుగురికి కంకర మిషన్ యజమాని తమకు హైకోర్టు నుండి నోటీసులు పంపినట్లు గ్రామానికి చెందిన సోమ శేఖర్, ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, నక్క యాదగిరి, గుర్రం చెన్నారెడ్డి, గుడాల వెంకటేష్‌లతో మరో ఇద్దరికి నోటీసులు రావడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హైకోర్టు నోటీసులకు ప్రతిగా తాము కూడా సీనియర్ న్యాయవాది రామచందర్‌రావు, ఎమ్మెల్యే రఘునందన్‌రావును కలిసి సమస్యపై పోరాటం చేస్తామని తెలిపారు.

## లాల్‌గడిమలక్‌పేట్ సబ్‌సెంటర్‌ను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ



లాల్‌గడిమలక్‌పేట్ సబ్‌సెంటర్‌ను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, పాల్గొన్న తదితరులు

**శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త**
లాల్‌గడిమలక్‌పేట్‌లోని ఆరోగ్యఉప కేంద్రాన్ని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ సబ్‌సెంటర్‌ను, పల్లె దావాఖానను ఆయన సందర్శించి ఆరోగ్యఉప కేంద్రం పనితీరు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న వైద్యం, మందులు, లబ్దిదారుల వినియోగంల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యఉప కేంద్రం స్టాక్ రిజిష్టర్‌ను ఆయన పరిశీలించారు. ప్రభలుతున్న వ్యాధుల విషయంపై ఆయన ఆరా తీశారు. కిట్‌ల మందుల పంపిణీ, లబ్దిదారులకు మరింత సహాయం అవసరమైతే సమీపంలోని పిహెచ్‌సిని లేదా పల్లె దావాఖానాను ఆరోగ్యసేవలు పొందవచ్చని, సిబ్బందితో ఎవరైనా సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించటానికి ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగ పనిచేయాలని ఆయన సూచించారు. లాల్‌గడి మలక్‌పేట్‌లో ఆరోగ్యఉప కేంద్రంకు వచ్చిన ప్రజలను కూడ ఆరోగ్య సేవల గురించి మందుల విషయంపై ఆయన ఆరా తీశారు.

## త్వరలోనే పరిగి నియోజకవర్గానికి సాగునీరు



**పరిగి ఆగస్టు11,ప్రభాతవార్త :**
పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చినందుకు త్వరలోనే పరిగి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు వస్తుందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పరిగి నియోజకవర్గంలో ఉన్న రైతులందరికి ఒక మంచి శుభవార్త అని అన్నారు. పరిగి నియోజకవర్గం తరపున పరిగి శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరవింద్ రావు, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బిఆర్ఎస్ నాయకులు ప్రవీన్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు

## ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది
### -తహసిల్దార్ కిషన్



గిర్మాపూర్‌లో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న తహసిల్దార్

**పెద్దేముల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి చేతిలో వజ్రాయుధం లాంటిదని తహసిల్దార్ కిషన్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం గిర్మాపూర్‌లోని పోలింగ్‌స్టేషన్‌ను ఆర్ఐ రాజిరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది అభివృద్ధికి, ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందుకు ప్రతిఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణి



నోట్‌బుక్స్ పంపిణి చెస్తున్న నరేందర్‌రెడ్డి

**మర్పల్లి ఆగస్టు 11,ప్రభాతవార్త :**
మర్పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం నాడు పేద విద్యార్థులకు నరేందర్‌రెడ్డి ఉచిత నోట్‌బుక్స్ మరియు టైలు, బేల్ట్స్ పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విధ్యర్థులే రేపటి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదాగాలని వారికి తన వంతు సహాయంగా నోట్‌బుక్స్, టై, టెల్ట్స్ పంపిణి చెశామని అదే విధంగా ఉన్నత స్థాయి వ్యక్తులు తమ వంతు సాహాయం చెయాలని వారు అన్నారు. విద్యార్థులు గురువుల పట్లా భక్తి చదువు పై శ్రద్ద ఉంచాలని క్రమశిక్షణతో విధ్యబ్యాసం చేసిన నాడు వారు అన్ని రంగాల్లో రానిస్తారని ఆయన అన్నారు. విద్యార్థులని పదివేల విలువ చేసే నోట్‌బుక్స్‌టై, బెల్ట్స్ పంపిని చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు ప్రభుత్వం అండ



కరింగూడలో రేషన్ షాపును ప్రారంభిస్తున్న సర్పంచ్ కొకుట్ల గోపాల్‌రెడ్డి

**కీసర, ఆగస్టు11, ప్రభాతవార్తః**
రేషనన డీలర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంగూడ గ్రామంలో రచమల్ల కవితకు నూతనంగా వచ్చిన రేషన్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు సకాలంలో షాప్‌ను తెరిచి ప్రజలకు సరుకులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడపట్ల మాధవరెడ్డి, వార్డు సభ్యులు దేశం పరమేష్‌గౌడ్, బొల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు శివరాంరెడ్డి, మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు తటాకం వెంకటేష్, గ్రామ పెద్దలు కందాడి క్రిష్ణరెడ్డి, దాసరి రవీందర్‌రెడ్డి, దేశం అంజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు తప్పక పాటించాలి
### - డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిఎస్పీ శేఖర్‌గౌడ్, ఎంవిఐ జోసెఫ్‌తో కలిసి ప్రైవేట్ స్కూల్ బస్సులను, ప్రవైట్ స్కూల్స్‌కు పిల్లలను తీసుకువెళ్లే వాహనాల ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల పత్రాలను పరిశీలించారు. వాహనాలు నడిపించే డ్రైవర్లకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. స్కూల్లకు పిల్లలను తీసుకువెళ్లే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితులలో వాహనాలను రాంగ్ రూట్‌లో తీసుకువెళ్లడం, ఓవర్ స్పీడ్‌గా వాహనాలను నిడింపించడం చేయరాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి స్కూల్ పిల్లలను తీసుకువెళ్లరాదని తెలిపారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ అబ్దుల్ రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రవేట్ స్కూల్ వాహనాలను పత్రాలను పరిశీలిస్తున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్.

## గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా : మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఆగస్టు 11, ప్రభాతవార్త ః**
మేడ్చల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విదంగా తన వంతు కృషి చేస్తున్నానని, అసంపూర్తి పనులను నెలలోపె పూర్తి చేసే విదంగా ముందుకు సాగుతున్నట్లు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని మునీరాబాద్, పూడూర్, రాజబొల్లారం, రాజబొల్లారం తండా పంచాయతీల్లో గురువారం మంత్రి మల్లారెడ్డి పర్యటించి పాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రాజబొల్లారంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను మంత్రి ప్రారంభించారు. అనంతరం నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నామని తెలిపారు. కరోన కారణంగా స్థానిక ప్రజా ప్రతినిధులకు అభివృద్ధి చేయడానికి ఆటంకం కలిగిందని, ఆయినా ఎందులో వెనుకపడకుండా పనులు చేశారని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న సీసీ రోడ్లు, దేవాలయాలను స్వంత ఖర్చులతో అభివృద్ధి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు. గ్రామాల్లో గుర్తించిన పనులను నేటి నుంచే ప్రారంభించి నెలలోపల పూర్తి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రామల్లారెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌లు గణేష్, బాబు యాదవ్, బాయమ్మ, మాంగ్యా నాయక్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, సొసైటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, కార్యదర్శి సుదర్శన్, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.



పూడూర్ గ్రామంలో పర్యటించిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## అక్రమ పద్ధతిలో దత్తతకు పాల్పడితే అది నేరం
### - అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



దత్తత సర్టిఫికెట్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్.

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**
అక్రమ పద్ధతిలో దత్తతకు పాల్పడితే అది నేరం అవుతుందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శుక్రవారం ఎడవల్లి శాంతికిరణ్, మాద్దిశెట్టి ప్రవీణ్ వారి చెల్లి నడుంచి రేవు ఆర్య ఆదిత్య అను అబ్బాయిని దత్తత తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ వారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దత్తత తల్లిదండ్రులకు బంధుత్వ దత్తత సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... అందరూ చట్టబద్ధమైన దత్తతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్రమ పద్ధతిలో దత్తతకు పాల్పడితే అది నేరం అవుతుందని, అలా తీసుకున్న దత్తత చెల్లుబాటుకాదని,, అలా తీసుకునన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఎవరైనా పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకోవాలంటే జిల్లాలోని బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి పద్మజ రమణ బంధుత్వ దత్తత గురించి వివరిస్తూ రక్త సంబంధీకులు, తల్లిదండ్రుల అనుమతితో దత్తత తీసుకునే వెసులుబాటును బంధుత్వ దత్తత అంటారని తెలిపారు. రక్తసంబంధీకులు అనగా అన్నా, చెల్లెళ్లు, అక్క చెల్లెళ్లు, మేనమామ, మేనత్తా పిల్లలను దత్తత తీసుకోవచ్చని ఇందుకుగాను పోర్టల్ నందు ధరఖాస్తు చేచసుకోవాలని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది గృహాన్ని సందర్శించి గృహ నివేదిక తయారు చేసి జిల్లా సంక్షేమ శాఖ అధికారి అనుమతితో దరఖాస్తు పరిశీలించిన పిదప రాష్ట్ర దత్తత విభాగానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అక్కడి నుంచి కేంద్ర దత్తత విభాగానికి అనునమతి కోసం ధరఖాస్తును పంపించడం జరుగుతుందని, కేంద్ర దత్తత విభాగం వారు పరిశీలించి ధరఖాస్తుదారునికి అనుమతి పత్రం పంపించడం జరుగుతుందని అన్నారు. ఆ అనుమతి పత్రంతో జిల్లా కలెక్టర్ దత్తత ఆర్డర్/సర్టిఫికెట్‌ను దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనితో వారు జనన ధృవీకరణ పత్రం పొందడం జరుగుతుంది. దానితో వారు సొంత తల్లిదండ్రులుగా భావించబడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి పద్మజరమణ, దత్తత ఇచ్చిన తీసుకున్న తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందించేందుకే నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు

- కొత్తగా మరో గ్రామ పంచాయతీగా రాకంచెర్ల రూపాంతరం
- మేడికొండలో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి భూమిపూజ

**పూడూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త :**
ప్రజలకు సుపరిపాలన అందించేందుకే సిఎం కెసిఆర్ అనుబంధ గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారని పరిగి మ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని మేడికొండ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ కింద రూ.20 లక్షల నిధులతో మంజూరి అయిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు ఎంపిపి మల్లేశం, జడ్పీటిసి మేఘమాల గుప్తా, మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు, స్థానిక సర్పంచ్ అనంతరెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గత నాల్గు సంవత్సరాల కింద 9 అనుబంధ గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని వివరించారు. అన్ని అర్హతలు ఉండికూడ గతంలో కొన్ని అనివార్యకారణాలవల్ల ఏర్పాటు కాని మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం రాకంచెర్లను కూడా ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పంచాయతీ ఏర్పాటు వరకు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేసిన శ్రీ తిరుమలనాధస్వామి దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మా, బీక్యానాయక్‌లతో పాటు గ్రామ ప్రజలను అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలో జరిగిన అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదన్నారు. రైతులకు 24 గంటల కరెంట్‌తోపాటు రైతు బంధు, రైతుభీమా పథకాలను, మిషన్ కాకతీయ. మిషన్ భగీరథల ద్వారా సాగు, తాగునీరు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతి గ్రామానికి తారు రోడ్లు, అంతర్గత సిసి రోడ్లను మంజూరి చేశామన్నారు. గతంలో వృద్ధులకు ఇస్తున్న 2వందల పించన్‌ను 2వేలు, వికలాంగులకు 4వేలు అందజేస్తున్నట్లు వివరించారు. వెనుకబడిన కుల వృత్తులకు రూ.లక్షా ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మేడికొండ, రాకంచెర్ల గ్రామాల్లో ఎమ్మెల్యేకు శాలువా, పూలమాలలతో సన్మానించిన ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, ఉప సర్పంచ్ నర్సింలు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు రాములు, బుచ్చమ్మ, మండలపార్టీ నాయకులు హరీశ్వర్‌రెడ్డి, ఖరీం, రయాస్‌ఖాన్, సుజిత్‌రెడ్డి, రఘు, జగన్, జంగయ్య, శ్రీహరి, రాంచెంద్రయ్య, నర్సింలు, అంజయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం మేడికొండలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మానానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి మల్లేశం, సర్పంచ్ అనంతరెడ్డి తదితరులు

## పర్యావరణ అనుమతులతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు

-కొడంగల్ నియోజకవర్గానికి 1లక్ష49వేల ఎకరాలకు సాగునీరు : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్, అగష్టు 11ప్రభాతవార్త**
పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు లభించడంతో త్వరలోనే పనులు ప్రారంబించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి పథకం ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే అత్యధికంగా కొడంగల్ నియోజకవర్గానికి 1లక్ష49 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తిప్పికొట్టారు. 30లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రపంచంలోనే ప్రసిద్ది చెందిన కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంబించన రోజే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కూడా ప్రారంబించే క్రమంలో నాడు పనులు పూర్తి కాకుండా వివిధ కోర్టులకు వెళ్ళి అడ్డుపడింది కాంగ్రేస్ నాయకులని దుయ్యబట్టారు. కానీ నూతన సచివాలయ ప్రారంబోత్సవం రోజే సీఎం కేసీఆర్ పాలమూరు-రంగారెడ్డి పనులు పరుగులు పెట్టేలా సంభందిత మంత్రులు, అధికారులతో సమీక్షించారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి వల్లే నిన్న ప్రాజెక్టు పనులకు అడ్డంకులు అన్ని తొలగి అన్ని అనుమతులు మంజూరైనట్లు తెలుపుతు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల కొడంగల్ నియోజకవర్గానికి ముందు 1లక్ష ఎకరాలకు మంత్రమే నీరు అందించే విధంగా డిజైన్ ఉండగా అన్నదాతల అభ్యర్ధన మేరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని అన్న గ్రామాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు చేసిన విజ్ఞప్తి వల్ల రీడిజైన్‌తో కానుకుర్తి దగ్గర నిర్మించే రిజర్వాయర్ ద్వారా అదనంగా 49వేల ఎకరాలకు సాగునీరు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోనున్న అన్ని నియోజకవర్గాల కంటే కొడంగల్ నియోజకవర్గంలోనే అత్యధికంగా 400 చెరువులు ఉన్నాయని, ఇవన్నీ కూడా ప్రాజెక్టు ద్వారా నింపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న కొద్ది రోజుల్లో ప్రాజెక్టు ద్వారా వర్షాలు పడినా పడకున్నా నియోజకవర్గంలోనున్న జల వనరులన్ని జలకళతో కళకళలాడి అన్నదాతలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని, అందులో భాగంగా 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతుభీమా, గిట్టుబాటు ధరతో పంటల కొనుగోలు తదితర పథకాలను అందిస్తు అన్నదాతలను అదుకోవడం జరుగుతుందన్నారు. కొడంగల్ నియోజకర్గ అభివృద్ధిపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు ప్రత్యేక దృష్టి సారించడంతో అభివృద్ధి పనులకు నిధులు పుష్కలంగా మంజూరీ చేస్తున్నారని, అందులో భాగంగా కొడంగల్, కోస్గీ మున్సిపాలిటీల అభివృద్ధికి అదనంగా మరో 10కోట్లు చోప్పున మంజూరీ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్, పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ భీములు, ముదిగండ్ల క్రిష్ణ, దాసప్పయాదవ్, కోట్ల యాదగిరి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీకి దరఖాస్తుల వెల్లువ

- లబ్ధిదారులకు అండగా నిలుస్తున్న నాయకులు



గృహాలక్ష్మీ ధరఖాస్తుల విషయంలో మహిళలకు సహాకారాలు అందజేస్తున్నా నాయకులు

**షాద్‌నగర్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజుల గడువు ఇవ్వడంతో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తమ తమ ధరఖాస్తులు అధిక సంఖ్యలో అందజేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గృహాలక్ష్మీకి ధరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడంతో గత రెండు రోజులుగా ధరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు సహితం తమ గ్రామ ప్రజలకు అండగా నిలుస్తూ లబ్ధిదారుల తరుపున ధరఖాస్తులు అందజేస్తున్నారు. అయ్యవారిపల్లి బీఆర్ఎస్ నాయకుడు పీఎం రమేష్ తమ గ్రామంలో 23 మంది లబ్ధిదారులు గృహాలక్ష్మీకి ధరఖాస్తు చేసుకోవడంతో వారి ధరఖాస్తులను ఒకటి రెండు సార్లు పరిశీలించి అన్ని సరిచూసుకొని వారి తరుపున అధికారులకు అందజేశారు. అదేవిధంగా మధురాపూర్ గ్రామానికి చెందిన మరో నాయకుడు సహితం తమ ప్రజలకు ఇదేవిధంగా సహాయ సహాకారాలు అందజేశారు. ఇలా ఆయా గ్రామాల నాయకులు తమ ప్రజల కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ ధరఖాస్తుల్లో ఎలాంటి పోరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఎంపీడీఓ కార్యాయలంలోనే కనిపిస్తున్నారు. ప్రజలకు అన్నివిధాలుగా సహాయ సహాకారాలు అందజేయడం పట్ల పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కరెంటు షాక్‌తో వ్యక్తి మృతి

**పెద్దేముల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
కరెంటు షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి రాములు (54) ఎప్పటి మాదిరిగానే తన ఎద్దులను తీసుకొని వ్యవసాయ పోలానికి వెళ్ళాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో చెరుకుపల్లి రాందాసు వ్యవసాయ పొలములో గల స్టార్టర్ వద్ద ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు బ్యాగరి రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## సిఎం కెసిఆర్ పథకాలు చరిత్రను సృష్టించాయి
### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి



రేగడి ఘణపూర్‌లో గోర్లను పంపిణీ చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త**
సిఎం కెసిఆర్ పథకాలు చరిత్రను సృష్టిస్తున్నాయని, తెలంగాణ ప్రభుత్వ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని చేవెళ్ల ఏమ్మెల్యే యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ళ మండలం రేగడి ఘణాపూర్‌లో రెండవ విడుత గొర్రెట పంషిణీ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధి పనులను సిఎం కెసిఆర్ మాత్రమే చేస్తున్నారన్నారు. గొర్రెలను పంపిణీ చేసి గోర్ల కాపరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే ఒర్వలేక ప్రతిపక్షాలను జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ మర్పల్లి క్రిష్ణారెడ్డి, మల్గారి రమణారెడ్డి, గిరిధర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్సింలు, కోత్తకాపు ప్రభాకర్‌రెడ్డి, అత్తెల్లి రాఘువేందర్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### పోచారం మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనర్సింహ కాలనీలో మంత్రి మల్లారెడ్డి తన స్వంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను శుక్రవారం సీఎంఆర్ హెల్త్‌సిటీ చైర్మన్ భద్రారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీలో సీసీ రోడ్లతో పాటు మండల పరిషత్ పాఠశాలలో ప్రహారిగోడ నిర్మాణ పనులు, శివాలయ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో పాటు భద్రారెడ్డిలు పరిశీలించారు. మున్సిపల్‌లో ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, ఎస్. రవీందర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేఖర్, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, కాశయ్య, అబ్బవతి నర్సింహ, బి. రాజేశ్వర్ రెడ్డి, జితేందర్

కెజిబివి విద్యాలయాల్లో ఉత్తీర్ణత సాధించిన

## ఉపాధ్యాయుల ధృవపత్రాల పరిశీలన పూర్తి

-ఫైనల్ జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపరిచాం
-ఏమైన అభ్యంతాలుంటే ఉపాధ్యాయులు సంప్రదించాలి
- జిల్లా జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు

**చేవెళ్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త**
రంగారెడ్డి జిల్లాలోని కెజెబివి విద్యాలయాల్లో పిజిసిఆర్‌టి, సిఆర్‌టి, పిఇటి పరీక్షలో ఉత్తీర్ణలైన ఉపాధ్యాయుల దృవపత్రాల పరిశీలన పూర్తి చేశామని రంగారెడ్డి జిల్లా జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు తెలిపారు. శుక్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఫైనల్ సెలక్షన్ జాబితాను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. డిఇఓరంగారెడ్డి.కాం నందు పోందుపరిచామని తెలిపారు. ఫైనల్ లిస్ట్‌లో ఏమైన అభ్యంతరాలుంటే ఈ నెల 12వ తేదిన జిల్లా పరిషత్ పాఠశాల బహదూర్‌గూడలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అభ్యంతరాలను తీసుకుంటామన్నారు. మరింత సమాచారం కోరకు పోన్ నంబర్ 8309009920ను సంప్రదించాలని రంగారెడ్డి జిల్లా జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు తెలిపారు.

## అశోక్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రతిభావంతులుగా ఎదగాలి
### - బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు నారాయన్‌రెడ్డి



మంబాపూర్ జడ్‌పిహెచ్ఎస్‌లో అశోక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**పెద్దేముల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
పోలీసు నియామక పరిక్షలో ఎస్ఐగా ఎంపికైన అశోక్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పట్టుదలతో చదివిప్రతిభావంతులుగా ఎదగాలని మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి ఆకాంక్షించారు. పెద్దేముల్ మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన అశోక్ నూతన ఎస్ఐగా సెలెక్ట్ కావడం పట్ల శుక్రవారం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి, హెచ్ఎం రాములు మాట్లాడుతూ మంబాపూర్ పాఠశాలలో విద్యనేర్చిన పూర్వ విద్యార్థి అశోక్ ఎస్ఐగా ఎంపికై ఇదే పాఠశాలలో సన్మానించుకోవడం అభినందనీయమని అన్నారు. కష్టపడి చదివితే సాధించలేనిదేదిలేదని నిరూపించిన అశోక్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత సమయంలో పోటితత్వాన్ని తట్టుకొని అనుకున్న లక్ష్యాన్ని అశోక్ సాధించడం పట్ల పాఠశాలకు, తన స్వంత గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
### -రెండో ఏఎన్ఎంల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి

**కొడంగల్, అగష్టు 11ప్రభాతవార్త**
వైద్య ఆరోగ్య శాఖ-కాంట్రాక్ట్ ఎంపిహెచ్ఎ(ఎఫ్)లను రెగ్యూలర్ చేయడంతో పాటు నోటిఫికేషన్2/2023 క్యాన్సిల్ తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేయాలని సీఐటీయూ అద్వర్యంలో రెండో ఎఎన్ఎంలు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వారు వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయ జిల్లా ఉపాద్యక్షులు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అద్యక్షులు కొత్తూరు చంద్రయ్య, ఏఎన్ఎంల జిల్లా అధ్యక్షులురాలు లీలావతి అనురా ధ, అనంతలక్ష్మీలు మాట్లాడుతు నోటిఫికేషన్ నెం.02/2023ను క్యానిల్ చేసి కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న ఎంపిహెచ్ఎ(ఫిమేల్)ల సర్వీసులను క్రమబద్దీక రించాలని కోరారు. 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం(బేసిక్) రూ.31.040లతో పాటు డీఏ. హెచ్ఆర్ఏ ఇతరాత్ర అలవెన్సులు అందిస్తు పెండింగ్ ఎరియర్స్ వెంటనే అందించాలన్నారు. అలాగే వ్యాక్సిన్ అలవెన్స్ రూ.500, యూనిఫాం అలవెన్సులు రూ.2500 అందించాలన్నారు. 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటీ లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలన్నారు. నైట్ డ్యూటీ, ఓపీ డ్యూటీలు రద్దు చేయడంతో పాటు బదిలీకి అవకాశం కల్పించాలన్నారు. విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించడంతో పాటు ఫీల్డ్ డ్యూటీ చేస్తున్నందున ఎఫ్.టీ.ఏ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు తిరుపతమ్మ, అనిత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ఏఎన్ఎంలు